డ్వామా పీడీగా సుబ్బారావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్గా కె.వెంకటసుబ్బారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పని చేస్తున్న వెంకట సుబ్బారావును రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లా డ్వామా పీడీగా నియమించింది. దీంతో డ్వామా ఆఫీస్లో వెంకట సుబ్బారావు పీడీగా బాధ్యతలు స్వీకరించారు. వెంకట సుబ్బారావుకు డ్వామా కార్యాలయ సిబ్బంది పూలమొక్కను అందించి అభినందనలు తెలిపారు.

డ్వామా పీడీకి పూలమొక్క అందిస్తున్న సిబ్బంది

అపార నష్టం.. సగమే పరిహారం..!

- జులైలో దెబ్బతిన్న పంటలకు దక్కని నష్ట పరిహారం
- ఆగస్టులో నష్టానికే పరిహారం చెల్లింపు
- అదేం లెక్కా అని ప్రశ్నిస్తున్న రైతులు
- రెండు జిల్లాల్లో ఇంకా రూ.11 కోట్లు పరిహారం పెండింగ్
- వెంటనే చెల్లించాలని రైతుల డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. అది నుంచి వరదలు, తుపానులు అన్నదాతను వెంటాడుతున్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. నిబంధనల పేరుతో కోత వేస్తూ అధికారులు వేసిన లెక్కలు, దెబ్బతిన్న పంటలకు సంబంధం లేని పరిస్థితి ఉంది. లెక్కల్లోకి నష్టానికి సైతం పరిహారం పూర్తిగా చెల్లించకుండా సగమే విడుదల చేయడంపై రైతుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వెంటనే రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఖరీఫ్ ఆరంభంలోనే జులైలో పెద్దఎత్తున వరదలు విరుచుకుపడ్డాయి. దీంతో రెండు జిల్లాల్లో పెద్దఎత్తున వరిపంట దెబ్బతింది. నాట్లు వేసి 30 రోజులు దాటలేదనే కారణంతో నష్టపరిహారం జాబితాలో దెబ్బతిన్న పొలాలను చేర్చలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనేక వడపోతల అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో 12,952 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. రైతులకు రూ.పది కోట్లు వరకూ పరిహారం అందించాలని ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. ఏలూరు జిల్లాలో 350 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చి రూ.80 లక్షల వరకూ నష్టపరిహారం అందించాలని తేల్చారు. ఎంతోమంది రైతులు రెండోసారి నారుమడులు వేసి సైతం దెబ్బతిన్న పరిస్థితి ఉంది. రెండోసారి ఆగస్టు మొదటి వారంలో విరుచుకుపడిన వరదలు, వర్షాలకు రెండు జిల్లాల రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూసింది. పశ్చిమగోదావరి జిల్లాలో 8,546 ఎకరాల్లో నష్టం వాటిల్లగా, ఏలూరు జిల్లాలో 7,484 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. సెప్టెంబర్ 17వ తేదీ తర్వాత ఖరీఫ్లో దెబ్బతిన్న పంటనష్టం రైతులకు అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. ప్రకటించినట్లుగానే పంట నష్ట పరిహారం విడుదల చేసింది. ఆగస్టులో దెబ్బతిన్న పంటలకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లాకు రూ.8.90 కోట్లు, ఏలూరు జిల్లాలో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రూ.6.50 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసింది. జులైలో నష్టపోయిన పంట నష్టపరిహారం విడుదల చేయలేదు. దీంతో పంటనష్ట పరిహారం జమవుతుందని ఆశించిన రైతులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ముందుగా దెబ్బతిన్న పంట నష్టపరిహారం విడుదల చేయకుండా, తర్వాత దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం విడుదల చేయడం ఏమిటో ఎవ్వరికీ అర్థం కావడం లేదు. కొంతమంది రైతులకు జమై, మరికొంతమంది రైతులకు పరిహారం జమ కాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెంటనే పంట నష్టపరిహారం విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పంట నష్టపోయిన రైతాంగం ఆర్థికంగా కొలుకోలేనంతగా ఉన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసే కౌలురైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. జులైలో దెబ్బతిన్న పంటల నష్టపరిహారం సైతం కొద్దిరోజుల్లోనే విడుదలయ్యే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతుండటంతో రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

కోలుకోలేని దెబ్బ

ఖరీఫ్ సాగు ఆరంభం నుంచి అన్నదాతకు దెబ్బమీద దెబ్బ అన్నట్లు పరిస్థితి తయారైంది. వరుసగా రెండు సార్లు విరుచుకుపడిన ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. 33 శాతానికిపైగా దెబ్బతిన్న పంట పొలాలను మాత్రమే అధికారులు నష్ట జాబితాలోకి తీసుకున్నారు. దీంతో వేలాది ఎకరాల్లో పంటలు కోల్పోయిన రైతులకు చిల్లిగవ్వ పరిహారం అందని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎంతోమంది కౌలురైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పుల పాలైన పరిస్థితి రెండు జిల్లాల్లోనూ నెలకొంది. ఒకవైపు కౌలురైతులకు బ్యాంకులు పంటరుణాలు ఇవ్వడం లేదు. మరోవైపు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందడం లేదు. దీంతో సాగుభారమై రైతులు నలిగిపోతున్నారు. పంటనష్టం నమోదు నిబంధనలు మార్చి రైతులకు న్యాయం చేయాలని అన్నదాత కోరుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో కోలుకోలేని దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలబడితేనే అన్నదాతకు న్యాయం జరుగుతుంది.

ధాన్యం కొనుగోలులో సమస్యలు రాకూడదు

తేమశాతం, గోనె సంచులపై ఇబ్బందులు నివారించండి
అధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం

ప్రజాశక్తి - ఏలూరు

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలూ ఉత్పన్నం కాకూడదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రైస్మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్మిల్లును సంప్రదించాల్సిన అవసరం లేకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతు తేమ శాతం విషయంలో ఒకసారి తేమ కొలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద టెక్నికల్ అసిస్టెంట్తోపాటు మిల్లర్ల అసోసియేషన్ తరఫున ఒకరిని ఉంచాలన్నారు. ధాన్యం రవాణా చేసే ప్రతి లారీలో కచ్చితంగా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలన్నారు. గోనె సంచుల సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్ల దగ్గరకు రైతులు వెళ్లే అవసరంగాని, ఐతిమిలాలే పరిస్థితిగాని రాకూడదని ఆయన స్పష్టం చేశారు. రైతు గోనె సంచులు, హమాలీలను, రవాణా ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ సొమ్ము నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లిస్తారనే విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గోనెసంచుల విషయంలో రైస్ మిల్లుల వద్దే వాటన్నింటినీ పరిశీలించి సక్రమ రీతిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఏడు లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం ఎగుమతి చేసిన దగ్గర నుంచి రైస్మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలూ, ఇబ్బందులూ రాకుండా జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని రైస్మిల్లర్స్ ప్రతినిధి ప్రభాకర్, ట్రాన్స్పోర్టర్ల సంఘం ప్రతినిధులు హామీ ఇచ్చారు. సమావేశంలో జెడ్పి ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి.శ్రీలక్ష్మి, డిఎస్ఒ ఆర్ఎస్ఎస్.రాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి

రెండో రోజు ప్రశాంతంగా టెట్ పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 శుక్రవారం రెండో రోజు ప్రశాంతంగా సాగింది. వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సిబిఎస్ఇ పాఠశాలలో ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షకు మొత్తం 185 మందికి 159 మంది హాజరవ్వగా 26 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఐదు గంటల వరకు జరిగిన పరీక్షకు మొత్తం 185 మందికి 163 మంది హాజరవ్వగా 22 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డిఇఒ ఎస్.అబ్రహం తెలిపారు.

స్వర్ణాంధ్ర-2047 విజన్కు సూచనలివ్వండి

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - ఏలూరు

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్కు ప్రతిఒక్కరూ మంచి సూచనలు అందించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించడంపై గురువారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో అధికారులతో సమీక్షించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో దేశంలోనే ముందుస్థానంలో నిలిపేందుకు స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికతో ముందుకెళ్తున్నారన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ విజన్కు ముఖ్యమంత్రి అన్ని రంగాల్లో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో ప్రథమస్థానంలో నిలిపేందుకు అవసరమైన విజన్ డాక్యుమెంట్ రూపొందించడంలో సమాజంలోని అన్ని తరగతుల ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటున్నారన్నారు. స్వర్ణాంధ్ర-2047 క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి, అందులో సూచించిన అభివృద్ధి సూచిక అంశాల్లో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. ఏలూరు జిల్లా విజన్ డాక్యుమెంట్ చక్కగా రూపొందించారని, అదేస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి పార్థసారథి చెప్పారు. కార్యక్రమంలో జెడ్పి ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, ఎంఎల్ఎలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డాక్టర్ కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా అటవీశాఖాధికారి రవీంద్ర దామా, జెడ్పి సిఇఒ కె.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర-2047 విజన్

స్వర్ణాంధ్ర-2047 ఎపి విజన్ అజెండాతో రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం రూపకల్పనలో భాగంగా వచ్చే ఐదేళ్లకు జిల్లాస్థాయి దార్శనికపత్ర రూపకల్పన కోసం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మంత్రి కొలుసు పార్థసారథి అధ్యక్షత వహించి స్వర్ణాంధ్ర-2047 పత్రాన్ని ఈ ఏడాది నవంబరు ఒకటో తేదీన విడుదల చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ విజన్ను జిల్లాస్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంతో అద్భుతంగా రూపొందించారన్నారు. అయితే దానిని ఆచరణ సాధ్యం చేయడానికి అందరి సమిష్టి కృషి ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. జెడ్పి ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డాక్టర్ కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు తదితరులు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను వినియోగపరచుకోవడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడతాయన్నారు. జిల్లా ఏయే రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందో గుర్తించి ఆయా రంగాల్లో మౌలిక సదుపాయాలు, మెరుగైన రహదారుల కల్పన చాలా అవసరమన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల ప్రతినిధులు తెలియజేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి మరింత మెరుగైన రీతిలో నివేదిక రూపొందించి జిల్లా విజన్ను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. సమావేశంలో డిఎఫ్ఒ రవీంద్రదామా, సిపిఒ బి.శ్రీదేవి, ఆర్డిఒలు కె.అద్దయ్య, అచ్యుత అంబరీష్, ఎం.వాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో లేని ఇసుక

ఉచిత ఇసుక విధానాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి
సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు

ద్వారకాతిరుమలలో...

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ఉచితంగా ఇసుక ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం నాలుగు నెలలైనా నేటికీ ఆ హామీ అమలు చేయడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు అన్నారు. ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.లింగరాజు మాట్లాడుతూ ఎక్కడా సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రాలేదన్నారు. ఉచిత ఇసుకని చిత్తశుద్ధితో అమలు చేసి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కట్ట భాస్కరరావు, ఆదికృష్ణ, బండారు శివాజీ శ్రీనివాసు పాల్గొన్నారు.

ముసునూరు : మండల కేంద్రమైన ముసునూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, కంచర్ల దుర్గారావు, కంచర్ల శ్రీను, కంచర్ల రమేష్, అనగాని వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సాంబయ్య, కంచర్ల సాంబయ్య, పోటూరు శ్రీను, కొల్లి శ్రీను, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : సిపిఎం ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉపాధిని కాపాడాలని, ధరల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జి.నాగరాజు, చిల్ల రామచంద్రం, పంది దాసు, జి.గోపీ, చెరుకూరి మరిడియా, మర్రి త్రిమూర్తులు, మర్రి సుబ్రహ్మణ్యం, ఉండి లూథియా పాల్గొన్నారు.

పెదపాడు : తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని పేరుకే కాకుండా ఆచరణలో అమలు చేయాలని కోరారు. ఇసుక అవసరమైన వారందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ రంగానికి చెందిన సామాగ్రి ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రెడ్డి లక్ష్మణరావు, షేక్ కరీముల్లా, పిట్టా రహేల్, ముసునూరి కొండలరావు, దుర్గారావు పాల్గొన్నారు.

చింతలపూడి : మండలంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు కావస్తున్నా నేటికీ ఉచిత ఇసుక విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సిఐటియు మండలాధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్.సూర్యకుమార్, భవన నిర్మాణ కార్మికుడు ఆర్.ధర్మారావు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డి.సత్యనారాయణ, కె.వాసు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : స్థానిక చిన గాంధీ బొమ్మ సెంటర్లో, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఇన్ఛార్జి తహశీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎన్ఆర్.హనుమాన్లు, పట్టణ కమిటీ సభ్యులు శోభనాద్రి, మండల కమిటీ సభ్యులు బోసు, లక్ష్మయ్య, సిపిఎం నాయకులు వసంతరావు, సామేలు పాల్గొన్నారు.

కలిదిండిలో...

బుట్టాయగూడెం : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం ప్రజలకు ఏమాత్రం అనుకూలంగా లేదన్నారు. దీనిని ఉపసంహరించుకుని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కుంజా గంగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మొడియం నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ఎ.ఫ్రాన్సిస్, తామా ముత్యాలమ్మ, మండల నాయకులు కోర్స జలపాలు, పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్, గిరిజన జ్యోతి, అధ్యక్షులు కూరం సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్ : ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రజలకు ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏలూరు అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉచిత ఇసుక సమస్యపై సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఇసుక పేద, మధ్య తరగతి ప్రజానీకానికి ఎటువంటి రవాణా ఛార్జీలు లేకుండా ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం నగర కమిటీ నాయకులు బి.జగన్నాథరావు, కె.రామాంజనేయులు, వివిఎన్.ప్రసాద్, ఎం.అరుణకుమారి, భవన నిర్మాణ సంఘం నాయకులు చంద్రశేఖర్, బుజ్జి, బాలాజీ పాల్గొన్నారు.

ఉంగుటూరు : తహశీల్దారు కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు, సిపిఎం నాయకులు ఆందోళన చేశారు. ఇసుక

నూజివీడులో...

నిల్వలు పెంచి ఉచితంగా అందించాలని కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం డిటి పూర్ణచంద్రప్రసాద్కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ కృష్ణారావు, నారపల్లి రమణారావు, సీరా అప్పారావు, వినోద్కుమార్, చిలకంటి కోట భాస్కరరావు పాల్గొన్నారు.

కుక్కునూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్ల లక్ష్మయ్య, పూలదాస్ రమేష్, ఎస్కె.మహబూబ్ పాషా, ఎండి పుల్లు పాల్గొన్నారు.

కలిదిండి : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్విడి.ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, నాయకులు వీరవల్లి భాస్కరరావు, డివి.సత్యనారాయణ, పరసా రాజేష్, బి.రామనాగేంద్రం, ప్రకాష్, ఏసు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ అక్బర్, పోతురాజు బాలాజీ, కె.శ్రీనివాసరావు, బి.సూరిబాబు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేసి తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన, టెంకాయల శ్రీను, కమిలి నాని, అలగంజి శ్రీను, కొప్రోతి శ్రీనివాసు, కంచ వరప్రసాద్, లావేటి సోంబాబు, కానూరు రాజు పాల్గొన్నారు.

కామవరపుకోట : సిపిఎం, భవన నిర్మాణ కార్మికుల సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉచిత ఇసుక అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ జి.ఎలీషాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ప్రభాకరరావు, వెంకటేశ్వరరావు, ధర్మరాజు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఇన్ఛార్జి తహశీల్దార్ సందీప్కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు సిరిబత్తుల సీతారామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్.కొండలరావు, కారం నాగ దుర్గ, అప్పారావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ పిఎన్వి.ప్రసాద్కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.శివనాగరాజు, ఎం.నరేష్, ఎస్.కోటేశ్వరరావు, నవీన్కుమార్, నాగేశ్వరరావు, రజిని, సుబ్బారావు, కుమారి పాల్గొన్నారు.

వన్స్టాప్ సెంటర్ సేవలపై విస్తృత ప్రచారం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వన్స్టాప్ సెంటర్ అందించే సేవలపైన విస్తృత ప్రచారం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్ను రత్నప్రసాద్ శుక్రవారం సందర్శించారు. వన్స్టాప్ సెంటర్లో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఫిర్యాదులను ఆన్లైన్ నమోదు ప్రక్రియను అనుసరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వన్స్టాప్ సెంటర్లో ఉన్న బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాధితులకు అవసరమైన పక్షంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ అడ్మిన్ నిర్మల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రత్నప్రసాద్

ట్రైకార్ ఛైర్మన్గా బొరగం శ్రీనివాసులు బాధ్యతలు

టిడిపి నేతల అభినందన

ప్రజాశక్తి - టి.నరసాపురం

ట్రైకార్ ఛైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొరగం శ్రీనివాసులును మండలంలోని టిడిపి నేతలు, జెడ్పిటిసి మాజీ సభ్యులు నల్లూరి వెంకటచలపతిరావు, మాజీ మండలాధ్యక్షులు పిన్నమనేని మధు, ఇతర నేతలు అభినందించారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు బొరగానికి ట్రైకార్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కేటాయించడంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. పూలబొకేతో అభినందనలు తెలిపారు. అనంతరం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛైర్మన్ పదవికి బొరగం శ్రీనివాసులు అర్హుడని, కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయనకు మంచి గౌరవం దక్కిందన్నారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో పవన్కుమార్, లింగారెడ్డి శ్రీను, తదితరులు ఉన్నారు.

పోలవరం : విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో బొరగం శ్రీనివాసులును జనసేన పోలవరం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పోలవరం మండలాధ్యక్షులు గుణపర్తి వీర వెంకట సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతు పోలవరం అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద గిరిజనులను ఆర్థికంగా బలవంతులను చేస్తారన్నారు. ఆయన చేసే మంచి కార్యక్రమాలకు కూటమిలో భాగస్వామైన జనసేన పూర్తి సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ఆయనను కలిసినవారిలో జనసేన పోలవరం మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయికృష్ణ, ప్రగడపల్లి సర్పంచి కలుం బాపిరాజు, జనసేన పార్టీ నాయకులు మూర్తి, మామిడిపల్లి వరప్రసాద్, మల్లెడి సునీల్, వీరపరాజు సత్తిబాబు, ఉడతా గణేష్, కోటం లక్ష్మణరావు, బిజెపి మండలాధ్యక్షుడు కామిశెట్టి నాగరాజు ఉన్నారు.

బొరగం శ్రీనివాసులును అభినందిస్తున్న టిడిపి నేతలు

నూజివీడు ఆర్డిఒగా వాణి బాధ్యతలు

నూజివీడు టౌన్ : నూజివీడు ఆర్డిఒగా నియమితులైన ఎం.వాణి శుక్రవారం కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందించారు. అనంతరం నూజివీడు ఆర్డిఒగా బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారిగా పని చేసి సాధారణ బదిలీలో భాగంగా నూజివీడు బదిలీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ఇప్పటివరకు నూజివీడు ఆర్డిఒగా పని చేసిన భవానీశంకరి తాడేపల్లిగూడెం ఆర్డిఒగా బదిలీ అయ్యారు.

కలెక్టర్తో ఆర్డిఒ వాణి

నూజివీడు డిఎస్పిగా ప్రసాద్ బాధ్యతలు

నూజివీడు టౌన్ : నూజివీడు డిఎస్పిగా కెవివిఎన్వి.ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విజయవాడ నుంచి నూజివీడుకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన డిఎస్పిని నూజివీడు పట్టణ, సిఐలు శ్రీనివాస్, రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్బాబు డిఎస్పిని కలిశారు.

డిఎస్పి ప్రసాద్

రోడ్లు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక సుందరయ్య కాలనీ, కొత్తూరు ఇందిరమ్మ కాలనీల్లో రోడ్లు వేయాలని, 19వ డివిజన్‌లో రోడ్డు, డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరచాలని సిపిఎం హనుమాన్ నగర్, 19వ డివిజన్ శాఖ డిమాండ్ చేసింది. స్థానిక సుందరయ్య కాలనీ సిపిఎం కార్యాలయంలో 19వ డివిజన్ హనుమాన్ నగర్ సిపిఎం శాఖ సభ చల్ల పైడియ (బుజ్జి) అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వీటిని అరికట్టడం మానేసి, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అనంతరం ఈ సభలో శాఖ కార్యదర్శి వి.సాయిబాబు గత మూడేళ్ల కాలంలో జరిగిన కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో కార్యదర్శిగా ఎ.గంగారావును ఎన్నుకున్నారు.

ముసునూరు ఎపిఎంగా రాంబాబు

ప్రజాశక్తి - ముసునూరు

మాట్లాడుతున్న ఎపిఎం రాంబాబు

ముసునూరు మండల ఎపిఎంగా కోమటి రాంబాబు బదిలీపై వచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలంలో ఎపిఎంగా పనిచేస్తున్న కోమటి రాంబాబు ప్రభుత్వ ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా ముసునూరు వచ్చారు. ముసునూరు వెలుగు కార్యాలయంలో సిబ్బందితో పాటు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి.పద్మావతి అధ్యక్షతన నూతన ఎపిఎం కోమటి రాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాల్లో సీసీలు, బుక్ కీపర్లు సక్రమంగా పనిచేయాలని, ప్రతిరోజు మండలంలోని ఏదో గ్రామంలో తన పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

శౌరి మాస్టారుకు పలువురి అభినందన

ప్రజాశక్తి - ముసునూరు

భారతి విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండేటి శౌరి మాస్టారుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా ఆనందదాయకంగా ఉందని మండల ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు మరియు నాగరాజు అన్నారు. శౌరి మాస్టారుకు నూజివీడు డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు రూరల్

ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో 9, 10 వార్డుల్లో మురుగునీరు పారుదల లేక ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బుగ్గల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చాటపర్రు 9, 10 వార్డుల్లో మురుగు డ్రెయిన్లను శుక్రవారం పరిశీలించారు. 9వ వార్డులో మురుగునీరు పారుదల లేక తీవ్ర దుర్గంధం వస్తుందని, పదో వార్డులో తాగునీటి పైపులైన్లు మురుగునీటిలో ఉండి నీరు కలుషితం అవుతుందని తెలిపారు. ఈ విషయాలపై గ్రామ కార్యదర్శికి విన్నవించుకున్నా ఎటువంటి ప్రయోజనం లేక రెండు వారాల క్రితం జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశామని తెలిపారు. కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి సమస్యను పరిష్కరించమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కరించలేదని అక్కడ ప్రజలు వ్యవసాయ కార్మిక నాయకుల దృష్టికి తీసుకొచ్చారని ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ శాఖాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

కొయ్యలగూడేనికి ఇద్దరు నూతన అధికారులు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

తణుకు ఎంపిడిఒగా పనిచేస్తున్న కె.కిరణ్‌కుమార్ బదిలీపై కొయ్యలగూడెం ఎంపిడిఒగా శుక్రవారం విధుల్లో చేరారు. ఉంగ్రాజావరం ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒగా పనిచేస్తున్న కె.శ్రీనివాసరావు బదిలీపై కొయ్యలగూడెం ఎంపిడిఒ కార్యాలయంలో విధుల్లో చేరారు. కొత్తగా వచ్చిన అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు.

సిఆర్.రెడ్డి కళాశాలలో రక్తదాన శిబిరం

ఏలూరు అర్బన్ : ఏలూరులోని సర్ సిఆర్.రెడ్డి పీజీ కళాశాలలో శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 35 మంది విద్యార్థులు రక్తదానం చేశారని జిల్లా క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది సిఆర్.రెడ్డి సంస్థల కళాశాలల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు రక్తదానం చేయడం ద్వారా తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తు చిన్నారులకు రక్తమార్పిడి చేయగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి రక్తదానం చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

బాధితులకు నిత్యావసర సరుకులు

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని కన్నాయిగుట్ట గ్రామంలో కుంజా ముత్యాలు, కుంజా సిరమమ్మా ఇళ్లు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయాయి. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ నూనె ప్యాకెట్, కేజీ పంచ దార విఆర్ఒ, టిడిపి కూటమి నాయకులు శనివారం అందించారు. సిపిఐ నాయకులు బాధితులను పరామర్శించి నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు.

మద్యం షాపులకు 115 దరఖాస్తులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నూతన మద్యం షాపులకు 115 దరఖాస్తులు వచ్చినట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత తెలిపారు. జిల్లాలో మొత్తం ఏడు ఎక్సైజ్ సర్కిల్స్ ఉండగా ఏలూరు సర్కిల్ పరిధిలో మూడు, చింతలపూడి సర్కిల్‌లో 38, పోలవరం సర్కిల్‌లో ఆరు, జంగారెడ్డిగూడెం సర్కిల్‌లో 14, భీమడోలు సర్కిల్‌లో 20, కైకలూరు సర్కిల్‌లో ఐదు, నూజివీడు సర్కిల్‌లో 29 ఆఫ్ లైన్ దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులతో కలిపి ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

అశ్లీల నృత్యాలకు పాల్పడితే చర్యలు

మండవల్లి : దసరా ముసుగులో అశ్లీల నృత్యాలకు పాల్పడితే సహించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామచంద్రరావు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని దసరా ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా మహోత్సవ పందిళ్లలో ఎటువంటి చట్ట వ్యతిరేక నృత్యాలకు పాల్పడకూడదన్నారు. ఊరేగింపులో కూడా భారీ ఎత్తున సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం చేయడానికి కూడా అనుమతులు లేవని తెలిపారు.

18న ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు

ఏలూరు అర్బన్ : ఈ నెల 18వ తేదీన విజయవాడలో జరిగే ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, కార్మిక హక్కుల ప్రజా హక్కుల పరిరక్షణ కోసం 24 చార్ట్ ఆఫ్ డిమాండ్స్‌తో కూడిన కరపత్రాన్ని ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ముద్రించిందని చెప్పారు.

ఇసిఆర్‌పి బృందానికి శిక్షణ

ప్రజాశక్తి - కామవరపుకోట

మండలంలోని ఆడమిల్లి గ్రామంలో రైతు మలకపల్లి వీర రాఘవయ్య వ్యవసాయ క్షేత్రంలో జిల్లా ఎన్ఎఫ్ఎఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని ఇసిఆర్‌పి బృందానికి శిక్షణ నిర్వహించారు. ఆయిల్‌పామ్, కొబ్బరి, కోకో, వక్కతో పాటు ఉద్యానవన పంటలు, కూరగాయలు, అల్లం, మామిడి అల్లం, మసాలా దినుసుల మొక్కలు, తీగజాతి వంటి దేశీరకాల పంటలను పరిశీలించారు.

విత్తన శుద్ధి పరిశోధనా కేంద్రం భూమికి సర్వే

టి.నరసాపురం : మండలంలోని అల్లంచర్లరాజుపాలెంలోని విత్తన శుద్ధి పరిశోధన కేంద్రం భూమిని సర్వే చేసి వ్యవసాయ శాఖ అధికారులకు అప్పగించాలని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ శాఖాధికారులు శుక్రవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు 40 ఎకరాల భూమిని సర్వే నిర్వహించారు. భూమికి హద్దులు చూపించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ముదినేపల్లి ఎంపిడిఒగా రామకృష్ణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి ఎంపిడిఒగా యద్దనపూడి రామకృష్ణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లా పామర్రు ఎంపిడిఒగా పని చేస్తున్న రామకృష్ణ బదిలీపై ముదినేపల్లి వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఎంవి.రమణారావు, ఇఒపిఆర్‌డిగా బి.అశోక్, పంచాయతీరాజ్ ఎఇగా అబ్దుల్ పాషా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులందరికీ మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శాలువలు కప్పి, పూలమాలలతో సత్కరించారు

జీలుగుమిల్లి ఎంపిడిఒగా వెంకటలక్ష్మి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ఎంపిడిఒగా కె.వెంకటలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరంలో ఎంపిడిఒగా చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చినట్లు ఆమె తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడిఒ కెఆర్ఎస్.కృష్ణప్రసాద్ జంగారెడ్డిగూడేనికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో జీలుగుమిల్లిలో బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మండలంలో పని చేసిన అనుభవం ఉందన్నారు. మండల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

యువత క్రీడల్లో రాణించాలి

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభంలో ఎంపీ మహేష్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

క్రీడాకారులతో ఎంపీ మహేష్‌కుమార్, ఎంఎల్ఎ బడేటి చంటి

క్రీడల్లో యువత రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిల్లో ఏలూరు ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎంఎల్ఎ బడేటి చంటి ఆకాంక్షించారు. అల్లూరి సీతారామరాజు స్టేడియంలో టి.మోహన్‌కుమార్ మెమోరియల్ పురుషుల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ - 2024ను ఎంపీ మహేష్‌కుమార్, ఎంఎల్ఎ బడేటి చంటిలు శుక్రవారం ప్రారంభించారు. వారు బాస్కెట్‌బాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం నిర్వహించిన ప్రారంభ సభలో ఎంపీ మహేష్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల పట్ల తనకున్న మక్కువను వెల్లడించారు. ఇతర నియోజకవర్గాలతో పోల్చితే ఏలూరు అసెంబ్లీ అభివృద్ధిలో ముందు వరుసలో నిలుస్తోందని, ఇందుకు బడేటి చంటి చేస్తోన్న కృషే కారణమని చెప్పారు. కీర్తిశేషులు మోహన్‌కుమార్ కుమారుడి చదువుకు తాను బాధ్యత స్వీకరిస్తానని, ఇందుకు విజయలక్ష్మి సేవా సొసైటీ ద్వారా ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ బడేటి చంటి మాట్లాడుతూ స్నేహితుని జ్ఞాపకార్థం అతని ఆకాంక్షను ముందుకి తీసుకెళ్లే ఆలోచన చేయడం ఎంతో ఆదర్శనీయమన్నారు. టోర్నమెంట్‌లో విజయం సాధించిన వారికి అందించే మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు రూ.12, రూ.తొమ్మిది, రూ.ఏడు వేలు టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి ఆధ్వర్యంలో అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళీ రామకృష్ణ, టిడిపి నాయకులు బొరోతు బాలాజీ, ఆర్నేపల్లి తిరుపతి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.చక్రవర్తి, డిఎస్‌డిఒ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - చింతలపూడి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థినికి పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి ప్రభుత్వ కళాశాలలో బిఎస్‌సి మొదటి సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని బి.కళ్యాణి ఫీజును పూర్వ విద్యార్థుల సంఘం ఫౌండర్ టి.విజయకుమార్, ప్రెసిడెంట్ డి.రాజశేఖర్, సెక్రటరీ ఎం.సత్యకుమార్, సభ్యులు టి.అద్దంకి, టి.బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం చెల్లించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి.మాదన్మోహన్, రాజాబాబు, డాక్టర్ లవకుశ, డాక్టర్ సరస్వతి, డాక్టర్ దేవానంద్, శ్రీనివాసరావు, పోలయ్య,వెంకటేశ్వరరావు, డాక్టర్ సంతోష్‌రావు కె.హరిప్రసాద్, విజయవాడ ఎస్ఆర్ఆర్ ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ నాగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపురం పంచాయతీ కార్యదర్శిగా విజయ్‌కుమార్

ఉంగుటూరు : నారాయణపురం పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా నేతల విజయ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా కామవరపుకోట మండలంలోని కెఎస్.రామవరం నుంచి వచ్చారు. గతంలో ఆయన చేబ్రోలు పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహించి ఉద్యోగోన్నతిపై పలు పంచాయతీల్లో కార్యదర్శిగా సేవలందించి నారాయణపురం కార్యదర్శిగా వచ్చారు. సర్పంచి దిడ్ల అలకనందశ్రీను, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆయన వెల్లడించారు.

కార్మికులకు అండగా సిఐటియు

కుక్కునూరు : కార్మికుల పోరాటానికి సిఐటియు ఎప్పుడూ అండగా ఉంటుందని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆశావర్కర్ లక్ష్మీమంగను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోబోతుందని తెలిపారు. ఆశావర్కర్ లక్ష్మీమంగపై టి.నరసా పురం మెడికల్ ఆఫీసర్, ఎంఎల్‌హెచ్‌పి నాగబాబు అధికార వేధింపులు చేసి చేయని తప్పుకు ఏడు రోజులు క్రితం అక్రమంగా తొలగించారని తెలిపారు. అక్రమ తొలగింపునకు వ్యతిరేకంగా ఆరు రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు ధర్నాలు చేసి, ఆరో రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట విధులు బైకాట్ చేసి ఐక్యంగా ధర్నాలు చేశారన్నారు. టి.నరసాపురంలో ఆశాల ధర్నా వద్దకు వచ్చి ఎంఎల్ఎ బాలరాజు సమస్య అడిగి తెలుసుకుని తొలగింపునకు కారణమైన డాక్టర్‌ను ఐసునూరు బదిలీ చేసి, నాగబాబుపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని, ఆశా వర్కర్ లక్ష్మీమంగను తిరిగి విధుల్లోకి తీసుకుంటామమని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎంఎల్ఎ బాలరాజుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - ముదినేపల్లి

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం అంబేద్కర్ నగర్, అంబేద్కర్ కాలనీకి చెందిన యువకులు మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు అందించారు. జై భీమ్ భవన నిర్మాణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ సుభాని, ఎంపిడిఒ వై.రామకృష్ణ, గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, ఎన్‌డిఎ నాయకులను కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జై భీమ్ భవన నిర్మాణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శేవా నాగజగన్‌బాబూరావు, లేళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్‌ను ఆనుకుని ఉన్న పంచాయతీ స్థలాన్ని అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం పంచాయతీ పాలకవర్గం తీర్మానించి తహశీల్దార్ ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించి అంబేద్కర్ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలంటూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు కృత్రిమ కాళ్లు అందజేత

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

డాక్టర్ ఇమ్మాది రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రెండు కాళ్లు కోల్పోయిన నలుగురు వికలాంగులకు కృత్రిమ కాళ్లను అందించడం అభినందనీయమని యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ విశ్రాంత అధ్యాపకురాలు ఉప్పలపాటి మణికుమారి అన్నారు. మండలంలోని తోటపల్లిలో ఉన్న హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో వికలాంగులకు కృత్రిమ కాళ్లను ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో హీల్ కారదర్శి తాతినేని లక్ష్మి, సిఇఒ కూరపాటి అజయ్‌కుమార్, సీనియర్ టెక్నిషియన్ కె.చిన్నా, హీల్ సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆరేపల్లి శిరీష అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాఘవేంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో పలు సమస్యల పరిష్కారం ప్రధాన అంశాలుగా ఉన్నాయన్నారు. నూజివీడు మండల వ్యవసాయాధికారి చాముండేశ్వరి మాట్లాడుతూ ఇ-పంట కింద 3,529 మంది రైతులకు 5505 ఎకరాల పంట నమోదు చేసి ఇ కెవైసి ధ్రువీకరించారని తెలిపారు. పిఎం కిసాన్ పథకం నుంచి 7,173 మంది రైతులు రూ.1.43 కోట్లు లబ్ధి పొందుతున్నారన్నారు. గడచిన రెండు నెలల్లో భారీ వర్షాలకు పంట నష్టపోయిన 116 మంది రైతులకు రూ.74.64 లక్షలు రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. పిడిఎస్ డిటి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రేషన్‌కార్డులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరికొన్ని డీలర్ షాపులు ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి ఆర్.హేమ మాట్లాడుతూ పామాయిల్, కొబ్బరి, మామిడి, అరటి, జామ, నిమ్మ, కోకో తోటలకు విస్తీర్ణ పథకం కింద 50 శాతం రాయితీ ఇస్తామన్నారు. మొక్కలకు, ఎరువులకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు.

శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేయాలి

దెందులూరు : ప్రజల శాంతియుత జీవనానికి భగ్నం కలిగిస్తూ, శాంతి భద్రతల విషయంలో ఎవరైనా ఆటంకం కలిగిస్తే ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ సూచించారు. నూజివీడు డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన కెవివిఎన్‌వి.ప్రసాద్ ఎంఎల్ఎ చింతమనేనిని దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతరం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎంఎల్ఎను కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఆదేశాలు జారీ చేశారు.

'ఎల్ఐసి పాలసీలపై జిఎస్‌టి రద్దు చేయాలి'

ఏలూరు అర్బన్ : ఏజెంట్లతో సంప్రదింపులు లేకుండా ఎల్ఐసి ఏకపక్షంగా కొత్త ప్రణాళికను ఆమోదించడాన్ని ఎల్ఐసి ఏజెంట్స్ ఆఫ్ ఇండియా, సిఐటియు ఏలూరు నగర కమిటీ తీవ్రంగా ఖండించాయి. భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి ఆఫ్ ఇండియా) ఐఆర్‌డిఎ నిబంధనలను అనుసరించి ఏకపక్షంగా యూనియన్ నాయకులతో, ఏజెంట్స్‌తో సంప్రదింపులు, చర్చలు లేకుండా కొత్త విధానాలను ప్రారంభించడాన్ని నిరసిస్తూ ఏలూరు-1 బ్రాంచ్ వద్ద శుక్రవారం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ స్టేట్ కమిటీ జనరల్ సెక్రటరీ గొట్టాపు రవికిషోర్, సిఐటియు ఏలూరు నగర కార్యదర్శి జె.గోపీ మాట్లాడుతూ కమిషన్‌పై ఆధారపడుతున్న ఏజెంట్ల పొట్ట కొట్టేవిధంగా ప్రభుత్వం అవలంభిస్తున్న దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సిఎం చంద్రబాబును కలిసిన వీరమల్లు బ్రదర్స్

ముదినేపల్లి : టిడిపి కైకలూరు నియోజకవర్గ కన్వీనర్, ముదినేపల్లి మండలం వడాలికి చెందిన వీరమల్లు నరసింహారావు విజయవాడ సచివాలయంలో సిఎం చంద్రబాబును శుక్రవారం కలిశారు. సిఎం చంద్రబాబును నరసింహరావు, అతని సోదరుడు వీరమల్లు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.

పెరటి తోటల పెంపకంతో ఉపాధి, ఫలసాయం

పోలవరం: పెరటి తోటల పెంపకంతో పోలవరం ప్రాజెక్టు పునరావాస కాలనీల ప్రజలు ఉపాధి ఫలసాయం పొందవచ్చని కేంద్రీయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ కరుణశ్రీ అన్నారు. కోండ్రుకోట పునరావాస కాలనీల్లో ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పెరటి మొక్కల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో స్వగ్రామాలను పంట పొలాలను, ఉన్న ఊరిని వదిలి మైదాన ప్రాంతాలకు వచ్చి త్యాగం చేసిన నిర్వాసితులు నేడు పునరావాస గ్రామాల్లో ఉపాధి లేక నిత్యావసరాలైన కూరగాయలు కూడా ధరల ప్రభావంతో కొనుక్కోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారి పరిస్థితులు స్వయంగా పరిశీలించిన కేంద్రీయ విశ్వ విద్యాలయం వారికి ఉపాధి ఫలసాయం అందే విదంగా పెరటి తోటల విత్తనాల పంపిణీ చేయడానికి సంకల్పించిందని ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వేదికగా వారికి విత్తనాల పంపిణీ చేయడం సంతృప్తికరంగా ఉందన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

మండవల్లి : అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి మెండ ఝాన్సీ తెలిపారు. మండవల్లిలోని అంగన్వాడీ సెంటర్లలో బాలింతలకు, గర్భిణులకు అందించిన సంపూర్ణ ఆహార పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని గర్భిణులు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలన్నారు. అనంతరం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గూడపాటి ఝాన్సీ, మెండా సురేష్, అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
O.S. No. 317/2023
Between:
కొట్టాల పేరీపటం -వాది
మరియు
నేతల లక్ష్మి అండ్ అదర్స్ -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: నేతల లక్ష్మి, W/o. (లేటు) విజయకుమార్, వయస్సు 42సం॥, హిందువు, స్త్రీ, డోర్ నెం. 5-7-14/1, 9వ వార్డు,మసీదు పేట, తాడేపల్లిగూడెం - 1, ప॥గో॥జిల్లా - AP
పై నెంబరు గ్రంధంలో వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికినీ, మీరు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024 సం॥రం తేదీనాటికి వాయిదా వేసి యున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొత్తపల్లి ప్రసాద్
అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది: 04-10-2024 సెల్: 99634 14172

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం
2nd Additional సివిల్ జడ్జి
(Junior Division) వారి కోర్టులో,
O.S. No. 141/2024
Plaintiff: Pakanati Subbarao
Defendant: Thattukolla Krishna
To
Thattukolla Krishna S\o. Subbayya, Uppalapadu Village, Kamavarapukota Mandalam, Eluru District, Jangareddigudem JCJ.
పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను సదరు దావా సంగతులు తెలిసియుండి సదరు సమన్లు తీసుకొనకుండా evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు పుత్తర్వులు ఇచ్చి ది. 18-10-2024 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.Siva Rama Krishna
Tadepalligudem Advocate for plaintiff
Date:30-09-2024 Tadepalligudem

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
I.A. 297/2023 in
O.S. No. 317/2023
Between:
కొట్టాల పేరీపటం పిటీషనరు/ వాది
మరియు
నేతల లక్ష్మి అండ్ అదర్స్ -రెస్పాండెంట్స్/ప్రతివాదులు
Notice to
R-1: నేతల లక్ష్మి, W/o. (లేటు) విజయకుమార్, వయస్సు 42సం॥, హిందువు, స్త్రీ, డోర్ నెం. 5-7-14/1, 9వ వార్డు,మసీదు పేట, తాడేపల్లిగూడెం - 1, ప॥గో॥జిల్లా - AP
పై నెంబరు గ్రంధంలో పిటీషనర్/వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికినీ, మీరు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024 సం॥రం తేదీనాటికి వాయిదా వేసి యున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొత్తపల్లి ప్రసాద్
అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది: 04-10-2024 సెల్: 99634 14172

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం
2nd Additional సివిల్ జడ్జి
(Junior Division) వారి కోర్టులో,
I.A. No. 271/2024 in
O.S. No. 141/2024
Plaintiff: Pakanati Subbarao
Defendant: Thattukolla Krishna
To
Thattukolla Krishna S\o. Subbayya, Uppalapadu Village, Kamavarapukota Mandalam, Eluru District, Jangareddigudem JCJ.
పై నెంబరు దావాలో రెస్పాండెంటుకు నోటీసులు పంపినను సదరు evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు పుత్తర్వులు ఇచ్చి ది. 18-10-2024 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.Siva Rama Krishna
Tadepalligudem Advocate for plaintiff
Date:30-09-2024 Tadepalligudem

KANAKADURGA
FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచీలు: -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్, ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, ... చింతలపూడి. ఫోన్ :9492934845, -DRNO :10-11-5/2 , 1 st Floor, Ganesh Chowk Center , Near Ravindra bharathi school, NIDADHAVOLU
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ 10-00 గంలకు మా బ్రాంచి ఆఫీసు నందు 2189.56 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారు నగలు #238-4-11, Subbammadevi High School Road, , Opp.Zed Labs, R.R.Peta, Eluru- 534 002. నందు వేలం వేయబడుతున్నాయి. ...
ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar-80746-56196

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి : తెనాలి
ఈ.పి. 61/2022 ఇన్ ఓ.యస్.386/2012
బిట్వీన్:
కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి .....డి. హెచ్.ఆర్
ఎదిరి
తానిగుండాల లక్ష్మీ మరియు ఇతరులు ... జె.డి.ఆర్స్.
1. తాని గుండాల లక్ష్మీ (1వ జె.డి.ఆర్)
భర్త జయప్రకాష్ రెడ్డి (లేటు)
2. తానిగుండాల ఉదయ ప్రకాష్ రెడ్డి (2వ జె.డి.ఆర్)
తండ్రి జయప్రకాష్ రెడ్డి (లేటు)
1, 2, వారలు డోర్ నెం.20-8-9/7, సాయిబాబా గుడి వద్ద, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.
3. తానిగుండాల ప్రియాంక తండ్రి విజయకుమార్ రెడ్డి డోర్ నెం. 1-10-19, చెరువు వారి వీధి, నాజరుపేట, తెనాలి.
సదరు ఈ.పి. నందు మీరు 1,2,6 జె.డి.ఆర్స్ అయి వున్నారు. సదరు పై ఈ.పి 11వ అదనపు జిల్లా కోర్టు నందు ఓ.యస్ నెం.386/2012 నందు వున్నటువంటి సొమ్మును జప్తు చేయు నిమిత్తము మీపై పై తెల్పిన ఈ.పి. పెండింగులో వున్నది. దరిమిలా సదరు ఈ.పి.లో మిమ్ములను 1, 2, 6వ జె.డి. ఆర్స్ అయిన మీకు కోర్టు వారు నోటీసులు పంపినను తీసుకొనక, జారీ అవ్వక, కాలయాపన జరుగుచున్న ఒదున సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం 1, 2, 6 జె.డి.ఆర్‌పై ఆర్డర్ 21, రూల్ 52 నోటీసు మీకు పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసు ది. 23-10-2024 వాయిదా గలదని తెలియజేయడమైనది. సదరు వాయిదా ది. 23-10-2024 న 1, 2, 6 జెడి.ఆర్స్ అయిన మీరు కాని, లేక మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పె తెల్పిన కోర్టులో ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను, కానిచో మిమ్ములను కోర్టు వారు పిలిచి మీ పరోక్షమున ఈ.పిని తీర్మానించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.
వాయిదా తేది. 23-10-2024
యమ్.ఏ.హమీద్ బేగ్,
వాది తరపు న్యాయవాది,
తెనాలి తెనాలి.

మహారాజశ్రీ సివిల్ జడ్జి - జూనియర్ డివిజన్ (ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి) వారి కోర్టులో, నర్సాపురం
O.S.57/2023
Between:
తిరుమాని వంశీకృష్ణంరాజు ...వాది
మరియు
మేకా శ్రీధర్‌చౌదరి, S/o.సత్యనారాయణ, డోరునెం.14-10-10/10, భాస్కర్ కాలేజి ప్రక్కన, నరసాపురం.
మరియు ఇద్దరు ...ప్రతివాదులు
ప్రకటన
పై నెంబరు గ్రంథములో మీరు ఒకటవ ప్రతివాది అయివున్నారు. పై నెంబరు గ్రంథము ది.21-10-2024 తేదికి వాయిదా అయివున్నది. పై నెంబరు గ్రంథములో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిన్ని మీకు అమలు జరుగనందున శ్రీకోర్టు వారు Substituted Service of Summons by way of Paper Publication ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు ది.21-10-2024వ తేదీన మీరు స్వయముగా కాని/మీ యొక్క ప్లీడరు గారి ద్వారా కాని, ఉదయం గం॥10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనియెడల సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
ఓ.ఎన్.కృష్ణ M.A.,M.B.A., M.Com., M.L.
నరసాపురం అడ్వకేటు, తణుకు-534211.
తేది.02.10.24 సెల్: 9848199440

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.61/2017 in O.S.No.29/2011
Between:
1.కొమ్ముల భాగ్యలక్ష్మి (డైడ్)
2.కొమ్ముల బ్రహ్మానందం (డైడ్)
3.కొమ్ముల జయ వెంకట రామకృష్ణ
4.సాధనాల సుజాత
5.కటికిరెడ్డి సత్యశ్రీ ...పిటీషనర్లు/డి. హెచ్. ఆర్స్
And
1.గుత్తుల వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వరరావు
2.గుత్తుల లక్ష్మీనరసమ్మ ...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్
పై నంబరు దావాలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారిచే ది.24.10.2024 తేదీన ఉదయం గం.10.30 ని॥ల నుండి కోర్టు ప్రాంగణంలో బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును. కావున కావలసిన వారు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి తెలియచేయడమైనది.
షెడ్యూలు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన మొగల్తూరు గ్రామం తాలుకూ ఆర్ఎస్.నంబర్లు 680/1 మెట్ట భూమి Ac.4-21లోని, Ac.0-14 సెంట్లలో తూర్పు వైపు Ac.0-07 సెంట్లు అనగా 339-00 చ॥గజముల స్థలంలో ఈ క్రింది హద్దుల మధ్య గల స్థలంకు హద్దుల వయనం.
తూర్పు: కదలి పరసురాముడు గారి ఇంటి స్థలం.
పడమర: కవురు సూర్యాకాంతం గారి ఇంటి స్థలం.
ఉత్తరం: కవురు కుటుంబరావు గారి ఇంటి స్థలం.
దక్షిణం : రోడ్డు
పై హద్దుల మధ్య మెట్ట భూమి స్థలం యావత్తు ఈజిమెంట్ హక్కులతోను
అమీనా వాల్యూ రూ.15,00,000
డిక్రీదారుని వ్యాల్యూ రూ.10,00,000
కోర్టు ఉత్తర్వుల ప్రకారం
పాలకొల్లు పి.డి.ఎస్.వి.బాలాజీ B.Com, B.L.
ది.03-10-24 ఎస్.జ్యోతి, M.B.A., LLB
అడ్వకేట్స్. పాలకొల్లు.
సెల్: 94904 33732